నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక




# తెలంగాణ జిల్లాలు

సోమవారం 12, మే 2025 పేజీలు: 04

## మాతృమూర్తులను.. అనాధలు చేయకండి

**-పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది**

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** నవ మాసాలు మోసి కని పెంచిన మాతృమూర్తులను అనాధలను చేయొద్దని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాధలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని సూచించారు. ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి







తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులుమే 11 ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బత్తుల యాకయ్య-కేతమ్మ కుమార్తె రమ్య- సూర్యచంద్ర, తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన నూనె మోహన్ రావు- స్వరూప రాణిల కుమారుడి సహదేవ్-అన్నపూర్ణల వివాహాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,పెదగాని సోమయ్య,బిల్లా సుధీర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,ధరావత్ రాజేష్ నాయక్, మాలోత్ సునీత రాజేందర్,

గుండాల నరసయ్య, చెవిటి సధాకర్,ప్రసాద్ రెడ్డి, మల్లేశం గౌడ్,తూనం శ్రావణ్ కుమార్, బిజ్జాల అనిల్, జలీల్, రాజేష్ కుమార్, చంటి యాకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహా స్వామి అధ్యయనోత్సవ - కళ్యాణ బ్రహ్మోత్సవాలు





**నర్సింహులపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి కొమీరే యాకయ్య 11 మే 2025**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో కపిల గిరి పై వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం కాకతీయుల కాలానికి ముందే వెలసి ఉందని, నర్సింహా స్వామి పేరు మీదుగానే గ్రామానికి నర్సింహులపేట అనేపేరు వచ్చిందని,ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ విశ్వాసం, స్వామివారు భక్తులుమొక్కితే కోరికలు తీర్చే యోగానంద లక్ష్మి నర్సింహా స్వామిగా ఖ్యాతి గడించారు,ఈ పురాతన దేవాలయం ఉమ్మడి వరంగల్ జిల్లాలోఎంతో ప్రసిద్ధి గాంచింది, స్వామివారికి సంతానం లేని దంపతులు సంతానం కలిగితే స్వామివారి పేరు పెట్టుకుంటామని మొక్కితే సంతన కలిగించే మహిమగల స్వామిగా, ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ విశ్వాసం, చుట్టుప్రక్కల ప్రాంతాలవాసులు సంతానం కలగగానే వారి పిల్లలకుస్వామి వారి పేరు పెట్టుకునేవారు.

అంతటి ప్రసిద్ధి చెందిన స్వామి వారి కళ్యాణ ఉత్సవాలు, శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి తిరు కళ్యాణోత్సవాలు ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల త్రయోదశి నుండి వైశాఖ తదియ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. స్వామివారి కళ్యాణోత్సవం వైశాఖ పూర్ణిమనాడు కనుల పండుగగా కళ్యాణ ఘట్టాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడతాయి.

తేదీ 12 మే 2025 సోమవారం ఉదయం 9 గంటలకు జతః స్థానార్చనము, అగ్ని ప్రతిష్ట, మూలమంత్రహవనములు

సాయంత్రం 7 గంటలకు ఎదురు కోలు, స్వామివారి తిరు కళ్యాణోత్సవము

తేదీ 13 మే 2025 మంగళవారం ఉదయం 9 గంటలకు వేద విన్నపం, చమస్థానార్చనములు, నిత్య హెూమ బలిహారణము, సుదర్శన హెూమము.

తేదీ 14 మే 2025 బుధవారం సాయంత్రం 5 గంటలకు పారువేట, దోపుఉత్సవం, బండ్లు తిరుగుట,

తేదీ 15 మే 2025 గురువారం చక్రస్నానాలు, ఏకాంత సేవలు, చేసి వేద పండితులు కళ్యాణ ఉత్సవాలకు ముగింపు పలుకుతారు కావున భక్తులందరూ స్వామివారి తిరు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని, ట్రస్ట్ చైర్మన్ నూకల గౌతంరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు కుమార చార్యులు తెలిపారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క





**ములుగు నేటి ఫోకస్ న్యూస్ మే 11**

ఆదివారం ములుగు మండలం లోని పలు గ్రామాలలో వెంకటేశ్వర పల్లి, భూపాల్ నగర్ పందికుంట, సర్వపూర్, గ్రామం జగ్గన్న గూడెం, పేగడపల్లి, పలు వివాహది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను పిల్లా పాపలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవితాంతం సంతోషంగా ఉండాలని, ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలిపి, ఓ పవిత్రమైన బంధం కుటుంబ విలువలు సంప్రదాయాలను నిలబెట్టే వేడుకలు సమాజంలో ఐక్యతను దోహద పడతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## నూతన బిజెపి మండల అధ్యక్షునిగా కట్టోజు భాస్కర చారి

**పెద్ద వంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 11**

మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన కట్టోజు భాస్కరాచారి మండల బిజెపి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు శ్రీ సౌద రమేష్ రాష్ట్ర పార్టీ పరిశీలకులు జిల్లా కమిటీ సంరచనా ప్రభారీ శ్రీ నంద రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ , జిల్లా నాయకులు నవీన్ రెడ్డి , ముఖ్య అతిథులుగా పాల్గొని నూతనంగా నియమిచబడిన పెద్దవంగర మండల అధ్యక్షునిగా కట్టోజు భాస్కరాచారి కి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరవైనాలుగు మండలాల అధ్యక్షులు అసెంబ్లీ కన్వీనర్ లు పాల్గొన్నారు. నా అధ్యక్ష పదవి నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి గారికి,జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సాయిని ఝాన్సీ, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకోటలో ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన రాచాల

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

తెలంగాణ ఇలవేల్పు నరసింహ స్వామి జయంతి వేడుకలు ఆదివారం కొత్తకోటలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ వాస్తు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు ప్రవీణయ్య ఆధ్వర్యంలో కొత్తకోట వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వెనకాల పెద్దగుట్ట దగ్గర నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఆవరణలో పూజారి రాజేష్ బృందం ఉదయం సుదర్శన హెూమం, నారసింహ హెూమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు నరసింహ రాజు రాచాలను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు అన్న ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద స్వామి, శ్రీనివాస్, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమర జవాన్ త్యాగాలు మరువలేనివి

### జవాన్ మురళి నాయక్ కు నివాళులు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 11**



అమర జవాన్ల త్యాగాలు మరువలేనివి దేశ భద్రత కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ల త్యాగాలు వృధా కావని టిడిపి తొర్రూరు మండల అధ్యక్షుడు భోగ భాస్కర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో టిడిపి ఆధ్వర్యంలో దేశ సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ లోని ఉగ్రస్తావరాలపై భారత్ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో తెలుగు బిడ్డ వీరమరణం పొందడం బాధాకర మన్నారు. సైనికుల త్యాగాలను దేశ ప్రజలు మరువబోరని తెలిపారు. జవాన్ల త్యాగాల వల్లే దేశ ప్రజలు సుఖంగా నిద్రపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దవంగర, కొడకండ్ల మండల అధ్యక్షులు బైన బిక్షపతి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నాయకులు సముద్రాల సోమయ్య, ఆర్. వెంకటేశ్వర్లు,ఘనపురం ఐలయ్య, కడుదుల రామయ్య, గుగులోత్ రమేష్, బోలగాని చిత్తరంజన్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.